క్లుప్తంగా

ఎల్‌ఓసీ అందజేత



తరిగొప్పుల: మండలంలోని అక్కరాజుపల్లికి చెందిన రేషన్ డీలర్ జొన్నగోని రాజు కుమార్తె సృజన చిన్నప్పటి నుంచి తుంటి ఎముక సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. బాలిక తండ్రి వైద్యానికి అవసరమైన ఖర్చులు పెట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారని తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాగపూరి కిరణ్‌కుమార్ గౌడ్ సీఎం సహాయ నిధి ద్వారా రూ.5 లక్షల ఎటీసీ విడుదల చేయించారు. అట్టి పత్రాన్ని ఆదివారం బాధితురాలి తండ్రికి అందజేశారు. నర్సింహులు, సుధాకర్‌రెడ్డి, బాలరాజ్, యాకూబ్, సంపత్, సదయ్య, లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సత్కారం



జనగామ: పట్టణంలోని గ్రేయిన్ మార్కెట్ ఏరియాలోని శ్రీ అరబిందో హైస్కూల్ 2022–03 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, మిత్రుడు కొరివి నవీన్ (ఎంబీబీఎస్ ఎండీ/జనరల్ మెడిసిన్) డీఎం (న్యూరోలాజీ/ఉస్మానియా జనరల్ హాస్పిటల్)ను ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో ఘనంగా సత్కరించారు. అరబిందో స్కూల్‌లో విద్యాభ్యాసం చేసి, ఉన్నత శిఖరాలకు ఎదిగిన స్నేహితున్ని మిత్రులు అభినందించారు.

పునఃప్రారంభోత్సవానికి తరలిరండి

దేవరుప్పుల : పాలకుర్తిలో సోమవారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ పునఃప్రారంభోత్సవానికి మండల పార్టీ శ్రేణులు, మీడియా మిత్రులు హాజరు కావాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అన్నారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి రానున్నందున సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా పులి మధు



నర్మెట : ముదిరాజ్ సంఘం మండల కేంద్రం అధ్యక్షుడిగా పులి మధుసూదన్‌ను సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక సంఘం భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కులస్తులు పాల్గొని ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ ముదిరాజ్‌ల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

నర్మెట/కొడకండ్ల: అర్హులైన ప్రతీ ఉపాధ్యాయుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్లు చాట్లూరి రామానుజా చార్యులు, చంద్రమోహన్ ఆదివారం తెలిపారు. తహశీల్ కా ర్యాలయాల్లో అర్హులైన ఉపాధ్యాయులంతా తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ కార్యాలయాల్లో ఫారం–19 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎస్‌ఏ కలాటి యాదయ్య, ఆర్‌ఐ సింగారం సాయిబాబా, జేఏ రాజశ్రీ, ఆర్‌ఏ ఉపేంద్ర, స్వప్న, స్వాతి, కవిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరిపై పిచ్చికుక్క దాడి

పాలకుర్తి టౌన్: పిచ్చి కుక్క దాడిలో ఇద్దరికి తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని చెన్నూరులో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బన్నేపాక ఎల్లమ్మ, యముడాల కార్తీక్‌ను కుక్క దాడి చేయడంతో తీవ్రంగా గాపడ్డారని తెలిపారు. గాయపడిన ఇద్దరినీ పాలకుర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు చికిత్స నిర్వహించారు.

పంటల మార్పిడి చేయాలి

చిల్పూరు : పంటల మార్పిడి చేయకుంటే భూమిలో సేంద్రియ కర్బనం తగ్గిపోయి పంటల దిగుబడి తగ్గుతుందని మండలంలోని మల్కాపూర్‌కు చెందిన రైతు కేశిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పంటలను పరిశీలించిన అనంతరం ఆదివారం గ్రామంలో ఆయన మాట్లాడుతూ రైతుమిత్రులు పంటల విషయంలో ఇక నుంచి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 5, 6 సంవత్సరాల నుంచి వరినే పెట్టడం వలన భూమిలో సేంద్రియ కర్బనం తగ్గి వివిధ రకాల తెగుళ్లు, పురుగులు పంటలను ఆశించి దిగుబడులు తగ్గిపోతున్నాయన్నారు.

రైతుకు సన్మానం

మండలంలోని మల్కాపూర్‌కు చెందిన కర్షక నేస్తం కేశిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డిని హనుమకొండ హరితవిహార్‌లో ఆదివారం వ్యవసాయ సంబధిత అధికారులు ఘనంగా సన్మానించారు.

బంతి సాగు.. భలే బాగు..

- తక్కువ పెట్టుబడితో అధిక లాభం
- మండల పరిధిలో ఇరవై ఎకరాల్లో సాగు



ఇప్పగూడెంలో సాగుచేసిన బంతితోట

స్టేషన్‌ఘన్‌పూర్ : ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించే దిశగా బంతిపూల సాగు కలిసివస్తుంది. బంతిసాగు రైతులకు లాభాల పంట కురిపిస్తుంది. ప్రతీ ఏడాది బతుకమ్మ పండుగ నుంచి సంక్రాంతి పండుగ వరకు బంతిపూలకు డిమాండ్ ఉంటుంది. బతుకమ్మ పండుగకు, దీపావళికి, కార్తీక మాసంలో గౌరీ నోములు, లక్ష్మీపూజలు, వ్రతాలు, వివాహాలు పలు శుభకార్యాలకు బంతిపూల అవసరం ఎంతో ఉంటుంది. అదే విధంగా డివిజన్‌లోని వివిధ దేవాలయాల బ్రహ్మోత్సవాల అలంకరణకు బంతిపూలను విరివిగా వినియోగిస్తారు. అయితే పూలకోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా డివిజన్‌లోని వివిధ మండలాల్లో కొందరు రైతులు తమకున్న వ్యవసాయ భూమిలో పావు, అర ఎకరంలో బంతిపూల సాగు చేస్తూ లాభాలు గడిస్తున్నారు.

తక్కువ సమయంలో పంట దిగుబడి

బంతిపూల సాగుతో తక్కువ సమయంలో పంట దిగుబడి వచ్చే అవకాశం ఉంది. ఘన్‌పూర్ డివిజన్‌లోని వివిధ మండలాల సన్నచిన్నకారు రైతులు బంతిపూల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. సాధారణంగా ఒక ఎకరం తోటలో 10 నుంచి 15 క్వింటాళ్ల వరకు పూల దిగుబడి వచ్చే అవకాశం ఉంది. అయితే ఎకరా పంటకు రూ.50వేల వరకు ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. ఘన్‌పూర్ మండల పరిధిలో పలువురు రైతులు తమకు చెందిన వ్యవసాయ భూమిలో పది గుంటలు, ఇరవై గుంటల భూమిలో బంతి పూల సాగు చేశారు. మండలంలో దాదాపు 30 మంది రైతులు దాదాపు 20 ఎకరాల్లో బంతిపూల సాగుచేస్తున్నారు. సాధారణంగా పంట కాలం 100 రోజుల నుంచి 120 రోజులకు వరకు ఉంటుంది. దిగుబడి సాగు చేసిన 50 నుంచి 60 రోజుల నుంచే వస్తుంది. తక్కువ పెట్టుబడి శ్రమ తక్కువ ఉన్నందున రైతులు ఈ పంట సాగుపై అధిక మొగ్గు చూపుతున్నారు.

ఎకరం భూమిలో సాగు చేశా



ప్రతీ ఏడాది బంతిపూల సాగు చేస్తున్నాను. ఎకరం భూమిలోసాగు చేస్తూ మిగిలిన భూమిలో మొక్కజొన్న తదితర పంటలు సాగు చేస్తున్నాను. బంతిసాగు పెట్టుబడికి ఎకరాకు సీడ్‌కు రూ.30వేలు, సాగు ఖర్చు రూ.20 వేలు మొత్తంగా దాదాపు 50వేల ఖర్చయింది. కిలోకు రూ.100 చొప్పున విక్రయిస్తా. దాదాపు రూ.లక్ష వరకు పంట దిగుబడి వస్తుంది.

– గొడి నాగరాజు, రైతు, ఇప్పగూడెం

పేదల పక్షాన నిలబడేది ఎర్రజెండానే



సమావేశంలో మాట్లాడుతున్న రాపర్తి సోమయ్య

జఫర్‌గఢ్ : పేదల పక్షాన నిలబడి సమస్యలపై నిరంతరం పోరాటం చేసేది ఒక్క ఎర్రజెండా మాత్రమేనని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మండలంలోని కూనూర్‌లో పార్టీ శాఖ మహాసభలు యాట మల్లయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. మహాసభ ప్రారంభం సమయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ దేశంలో పేదలు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిష్టు పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలుపించుకునేందుకు కార్యకర్తలు పని చేయాలన్నారు. అనంతరం పార్టీ గ్రామ కార్యదర్శిగా శాగ యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో పార్టీ నాయకులు శాగ శ్రీను, ఓరుగంటి తిరుపతి, నాగరాజు, శాగ నరేష్, లక్ష్మి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు



సాక్షి ఎఫెక్ట్..

దేవరుప్పుల : జనగామ–సూర్యాపేట రహదారిలో కామారెడ్డి గూడెం పరిధి ఫుట్‌పాత్‌లపై విస్తరించిన పిచ్చిమొక్కలను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం తొలగించారు. 'పిచ్చిమొక్కలు తొలగించరూ.?' సాక్షి ప్రచురించగా స్పందించిన మండల పంచాయతీ అధికారులు స్థానిక జీపీ సిబ్బందిచే పిచ్చిమొక్కలు తొలగించడంతో పాదచారులు ప్రశాంతంగా నడిచేందుకు సులభతరంగా మారింది. ఈ విషయమై ఎంపీడీఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రహదారి ఫుట్‌పాత్‌ల నిర్వహణ టోల్‌గేట్ పరిధిలో ఉన్నప్పటికీ స్థానిక ప్రజల ఇబ్బందుల దృష్ట్యా తమశాఖ పరంగా సత్వర చర్యలు చేపట్టామన్నారు.

గుముడవెల్లి బ్రదర్స్‌కు ఎంబీబీఎస్‌లో సీటు



ఎంబీబీఎస్ సీటు సాధించిన మహేష్, రాకేష్

దేవరుప్పుల : సాధారణంగా ఓ కుటుంబంలో ప్రభుత్వ వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందితేనే భళా అనే రోజుల్లో ఏకంగా ఒకే కళాశాలలో గుముడవెల్లి బ్రదర్స్ సీటు పొందిన వైనం ప్రత్యేకతను సంతరించుకుంది. మండలంలోని కడవెండిలో చేనేత కుటుంబానికి చెందిన గుముడవెల్లి యేలేందర్ వైద్యఆరోగ్య శాఖలో ఇటీవల హెల్త్ సూపర్ వైజర్‌గా విధుల్లో చేరారు. తాను చేస్తున్న వైద్య విభాగాంలోనే తన కుమార్తెతో పాటు ఇద్దరు కొడుకులు రాణించాలనే సంకల్పం నేరవేరింది. ఈ క్రమంలోనే కుమార్తెకు ఇక్కడ ప్రభుత్వ సీటు రాకపోవడంతో విదేశాల్లో విద్యనభ్యసిస్తోంది. ఈ క్రమంలోనే ఎలాంటి ఖర్చులు లేకుండా ప్రభుత్వ సీటు పొందాలనే సంకల్పంతో పెద్ద కొడుకు మహేష్ లాంగ్‌టర్మ్ చేసి నీట్‌లో 537(1,53,709 ర్యాంకు) మార్కులు సాధించాడు. అన్న బాటలో తమ్ముడు రాకేష్ ఏకకాలంలోనే 536 (1,55,908 ర్యాంకు) మార్కులు సాధించాడు. వీరిద్దరు ఇటీవల ప్రభుత్వ వైద్యకళాశాలలో ప్రవేశం కోసం వెబ్‌ఆప్షన్లు పెట్టుకోగా ప్రభుత్వ వైద్యకళాశాల మంచిర్యాలలోనే ఇద్దరికి మొదటి విడత జాబితాలో ఎంబీబీఎస్ సీటు రా వడం గమనార్హం. నీట్ మార్కుల పరంగా, కళాశాల సీటు పరంగా వరుస క్రమంలో పొందడం కొసమెరుపు.

ఎస్సైని కలిసిన నాయకులు

బచ్చన్నపేట : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఎస్ కే హమీద్‌ను పలు పార్టీల నాయకులు కలిశారు. ఆదివారం కలిసి ఆయనను శాలువాలతో సన్మానం చేశారు. కలిసిన వారిలో మాజీ సర్పంచ్‌లు, బీజేపీ నాయకులు పలువురు ఉన్నారు.

కోదండరాంకు సన్మానం

రఘునాథపల్లి : వరంగల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఎమ్మెల్సీ కోదండరాంను మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె రమేష్, భాస్కర్, మహేందర్, కిషన్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

ఝూన్సీరెడ్డికి పలువురి పరామర్శ



దేవరుప్పుల : ఝూన్సీరెడ్డిని పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పాలకుర్తి: ఇటీవల తొర్రూరులో షాపు ప్రారంభోత్సవంలో తీవ్రంగా గాయపడిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఝూన్సీరెడ్డిని పాలకుర్తి నాయకులు ఆదివారం పరామర్శించారు. మార్కెట్ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ ఎంపీపీలు శ్రీనివాస్, యాక స్వామి, ఈబీసీ రాష్ట్ర నాయకుడు పులి గణేష్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్, శ్రీనివాస్, పుల్లయ్య, కొండయ్య, అంజిరావు తదితరులు ఉన్నారు.

దేవరుప్పుల : అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఝూన్సీరెడ్డిని పీఏసీఎస్ డైరెక్టర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తిగౌడ్ వర్గీయులు ఆదివారం సాయంత్రం పరామర్శించారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డితో ఆమె ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోని త్వరగా కోలుకోని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ జాకీర్, మహేందర్, రమేష్, సోమనర్సోజీ, భాస్కర్, చారీ, రాంబాబు, పురుషోత్తం, ఉప్పుల ప్రకాష్, అనిల్, తదితరులు ఉన్నారు.

ఝూన్సీరెడ్డి కోలుకోవాలని పూజలు

కొడకండ్ల : గాయపడిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝూన్సీరెడ్డి త్వరగా కోలుకోవాలని కాంగ్రెస్ నాయకులు పూజలు నిర్వహించారు. ఆదివారం రేగుల గ్రామంలోని సాయిబాబా ఆలయంలో గ్రామశాఖ అధ్యక్షుడు బొమ్మరబోయిన శివకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అనీల్‌రెడ్డి, జంపయ్య, సునీత, సోమనర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, సోమిరెడ్డి, సతీష్, మల్లయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు



చిల్పూరు : మండలంలోని మల్కాపూర్‌కు చెందిన నామాల వేణుపై మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ ఆదివారం సాయంత్రం తెలిపారు. గ్రామానికి చెందిన వేణు(21) ఇదే మండలం లింగంపల్లిలోని బ్రాంచి పోస్టాఫీసులో పోస్టుమెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరిగానే శనివారం సాయంత్రం విధులు ముగించుకుని ఇంటికి రాకపోవడంతో బంధుల ఇళ్లకు వెళ్లి ఉండవచ్చని కుటుంబ సభ్యులు భావించారు. ఆదివారం వరకు కూడా అతని జాడ తెలియరాలేదు. దీంతో వేణు అన్న ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రికార్డుల ప్రకారమే ప్రహరీ నిర్మించాలి

చిల్పూరు: సహకార సొసైటీకీ ఉన్న స్థలానికి హద్దులు నిర్ణయించాక రికార్డుల ప్రకారమే ప్రహరీ నిర్మించాలంటూ ఆదివారం వివిధ పార్టీ నాయకులు పనులను అడ్డుకున్నారు. ఉదయం స్టేషన్‌ఘన్‌పూర్ పీఏసీఎస్ డైరెక్టర్లు ఊమ్లానాయక్, వక్కల రాజులు పనులు చేపట్టేందుకు రాగా అడ్డుకున్నారు. రికార్డుల ప్రకారం సొసైటీకి తీశాక మిగిలిన స్థలాన్ని గ్రామ పంచాయతీ అవసరాలకు ఉపయోగించుకుంటామని అన్నారు.

నేడు కలెక్టరేట్ వద్ద ధర్నా

జనగామ రూరల్: జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని యూనియన్ గౌరవ అధ్యక్షుడు రాపర్తి రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్లతో ధర్నా చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

దేవరుప్పుల : జీపీ సిబ్బంది అపరిష్కృత సమస్యలతోపాటు బకాయి వేతనాల చెల్లింపుకై సోమవారం కలెక్టరేట్ ఎదుట ఉదయం 11 గంటలకు తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం (సీఐటీయు) జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్నగౌడ్ పిలుపునిచ్చారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

నర్మెట : ప్రధాని మోదీ నాయకత్వంలోని బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని పార్టీ జిల్లా కార్యదర్శి దరావత్ రాజు, మండల అధ్యక్షుడు రంగు మురళి అన్నారు. పీఎం కిసాన్ 18వ విడుత నిధులను రైతుల ఖాతాల్లో రూ. 20 వేల కోట్లు జమ చేసిన సందర్భంగా ఆదివారం స్థానిక చౌరస్తాలో మోదీ చిత్రపటానికి నాయకులు, అభిమానులు, రైతులు పాలాభిషేకం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, అధికార ప్రతినిధి శ్రీనివాస్, దళిత మోర్చా అధ్యక్షుడు కొంరెల్లి, ఉపాధ్యక్షులు రాజు, జహంగీర్, మండల కార్యదర్శి సిద్దులు, పాల్గొన్నారు.

నర్సింగానంద్ మహరాజ్‌పై కేసు నమోదు చేయాలి



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న ముస్లింలు

జనగామ: మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉత్తరప్రదేశ్‌లోని ఘజియా బాద్ దస్నాదేవీ ఆలయ పూజారి యతి నర్సింగానంద్ మహరాజ్‌పై కేసు నమోదు చేయాలని కోరుతూ ఆదివారం జిల్లా కేంద్రంలో ముస్లింలు నిరసన ర్యాలీ చేపట్టారు. జిల్లా ముస్లిం డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దేశంలో ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో ముస్లిం మైనారిటీ నాయకులు ఎండి రఫీమతిన్, ఇద్రీస్, ఎండి. షకీల్, రహీం రమీష్, మౌలానా షాకీర్‌సాబ్, యాకూబ్, లతీఫ్ షరీఫ్, ముస్తఫా, యూసుఫ్, ఖలీమ్, షఫీఖ్ ఉన్నారు.

అమ్మవారికి ఘనంగా పూజలు



పూజలో పాల్గొన్న భక్తులు

స్టేషన్‌ఘన్‌పూర్ : శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డివిజన్ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లితో పాటు మండలంలోని తాటికొండ గ్రామంలో కనకదుర్గ అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. శివునిపల్లిలోని బరోడా బ్యాంకు వద్ద శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో వేదపండితులు వినయ్‌శర్మ ఆధ్వర్యంలో, ఘన్‌పూర్‌లో ఎల్లమ్మగుడి వద్ద శ్రీమాతాదేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో పూజారి శేఖర్‌శర్మ ఆధ్వర్యంలో, తాటికొండలో కనకదుర్గా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజలను పురోహితుడు వరుణాచార్యులు ఆధ్వర్యంలో దుర్గా అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు.

మహాలక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు

పాలకుర్తి టౌన్: శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆ లయంలో ఆదివారం నాలుగోరోజు మహాలక్ష్మీ దేవి అలంకరణలో చండిక అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం,కుంకుమార్చన, చండీహోమం నిర్వహించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జఫర్‌గఢ్: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



స్టేషన్‌ఘన్‌పూర్ : అధ్యాపకులతో పూర్వ విద్యార్థులు

జఫర్‌గఢ్ : మండలంలోని తిమ్మంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998–99 పదో తరగతి బాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం నిర్వహించారు. వివిధ రంగాల్లో స్థిరపడి అనంతరం 25 ఏళ్లకు ఇదే పాఠశాల వేదికగా విద్యార్థులు కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకోవడంతో పాటు విద్యార్థి దశలో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గురువులు దస్తగిరి, బైరి నర్సయ్య, భాస్కర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2011–13 విద్యాసంవత్సరం ఇంటర్ సైన్స్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కళాశాల ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గురువులను ఘనంగా సన్మానించారు. కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సాంబమూర్తి, అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

డీజేలపై నిషేధం ఎత్తివేయాలి



స్టేషన్‌ఘన్‌పూర్ : నిరసన తెలుపుతున్న డీజే కార్మికులు

స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్: డీజేలపై విధించిన నిషేధాన్ని తక్షణమే ఎత్తివేయాలని డీజే సౌండ్స్ వ్యాపారులు, కార్మికుల సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు భూక్య సురేష్, భూక్య రాజునాయక్, మహమ్మద్ రఫీక్ కోరారు. డీజేలపై నిషేధాన్ని ఎత్తివేయాలని కోరుతూ డీజే సౌండ్స్ వ్యాపారులు, కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద ఆదివారం కాసేపు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం డీజే సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట వద్ద జరిగిన డీజే సౌండ్స్ వ్యాపారుల సమావేశానికి. జఫర్‌గఢ్ నుంచి చలో జనగామకు వారు తరలివెళ్లారు. ముందుగా జఫర్‌గఢ్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూక్య రాజునాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా ఉప్పునూతల నాగరాజు, కార్యదర్శిగా మహమ్మద్ రఫీక్‌తో పాటు పలువురు ఎన్నికైన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాది రూపాయలు వెచ్చించి డీజే సౌండ్స్ వ్యాపారం చేస్తున్నామని, వందలాది కుటుంబాలు డీజే సౌండ్స్ పనిపై ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. నిషేధిస్తే ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేలాది కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు కేశోజు భీష్మాచారి, రజాక్, లింగమూర్తి, గోరంతల రాజు, నీల రాకేష్, మజర్, నాగరాజు, వికాష్, పవన్, సాంబ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



కొడకండ్ల: ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు



నర్మెట : ఆర్థికసాయం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

కొడకండ్ల : తమతో కలిసి చదువుకొని అనారోగ్యంతో మృతి చెందిన మిత్రుడి కుటుంబానికి మిత్రులంతా కలిసి ఆర్థిక చేయూతనందించారు. ఏడునూతుల గ్రామానికి చెందిన బొల్లోజు కృష్ణాచారి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో మిత్రులంతా ఏకమై తమవంతుగా రూ.60.500 ఆర్థికసాయాన్ని ఆదివారం కుటుంబసభ్యులకు అందించారు.

నర్మెట: బీఆర్‌ఎస్ వెల్దండ గ్రామ శాఖ అధ్యక్షుడు బైరగోని రవీందర్ (45) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఆదివారం మృతుడి కుటుంబాన్ని నాయకులు పరామర్శించి రూ. 52 వేల ఆర్థికసాయం అందజేసి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. పరామర్శించిన వారిలో పార్టీ ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, వైస్ ఎంపీపి ఆగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజలింగం, మాజీ సర్పంచ్ వెంకట రమణారెడ్డి, టౌన్ అధ్యక్షుడు రవి ఉన్నారు.

దేవరుప్పుల : మండలంలోని కడవెండిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెద్ది కిష్టయ్య భార్య యాకాంత పాముకాటుకు గురై మృతి చెందగా ఆ కుటుంబానికి పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి ఆదివారం ఆర్థికసాయం అందించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

చిల్పూరు : మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన జక్కుల కొంరయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు యాకూబ్ ఆధ్వర్యంలో కుటంబ సభ్యులను ఆదివారం పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో రంగు రవి, ఎడ్ల శ్రీను, మల్లయ్య, అసాద్, కొంరయ్య, సాయికిరణ్, రాజేష్, సుధాకర్, రమేష్, రాజు తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

(బీజేపీతోనే దేశాభివృద్ధి – కొనసాగింపు) ...పటానికి నాయకులు, అభిమానులు, రైతులు పాలాభిషేకం నిర్వహించారు. ఆదివారం మండలంలోని ఈరవెన్నులో గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కు ఉప్పలయ్య ఆధ్వర్యంలో మోదీకి పాలాభిషేకం నిర్వహించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.

దుర్గామాతకు పూజలు

బచ్చన్నపేట : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో నెలకొల్పిన దుర్గామాత విగ్రహాలకు ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

జఫర్‌గఢ్ : మండల కేంద్రమైన జఫర్‌గఢ్ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు టి.చరణ్, ఎం.లావణ్య రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలకు చెందిన చరణ్, లావణ్య ఇటీవల జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో తమ క్రీడా ప్రతిభను కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. సోమవారం నుంచి హనుమకొండలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడంతో పాటు ఈ పోటీల్లో కూడ మరింత క్రీడా ప్రతిభను కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆయన కోరారు.

వేదపండితుల ఆశీర్వచనం

లింగాలఘణపురం: మండలంలోని జీడికల్ వీరాచల రామచంద్రస్వామి ఆలయంలో 34 ఏళ్ల సుదీర్ఘకాలం జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదోన్నతిపై జనగామలోని ఉప్పలమ్మ ఆలయ ఈఓగా బదిలీపై వెళ్లిన రాములుకు ఆదివారం జీడికల్ ఆలయ వేదపండితులు భార్గవాచార్యులు, మురళీధరాచార్యులు ఆశీర్వచనం చేశారు. సోమవారం రాములు జనగామ ఈఓగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రైతు బాంధవుడు ప్రధాని మోదీ

పాలకుర్తి టౌన్: రైతులకు 18వ విడత నిధులు విడుదల చేసినందుకు ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఆదివారం మండలంలోని ఈరవెన్నులో గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కు ఉప్పలయ్య ఆధ్వర్యంలో మోదీకి పాలాభిషేకం నిర్వహించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.


ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకుడి మృతి

పాలకుర్తి: మండలంలోని దర్దేపల్లికి చెందిన సీనియర్ ఆర్యవైశ్య సంఘం నాయకుడు ఇమ్మడి సోమయ్య(80) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం ఆయనను పలువురు నాయకులు ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మండల కార్యదర్శి బైరు భార్గవ్, దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మార్కెట్ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కాంగ్రెస్ వెనుకబడిన తరగతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ పులి గణేష్, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు ఉన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

బచ్చన్నపేట : బ్యాంకుల్లో తీసుకున్న రుణ వాయిదాలను సకాలంలో చెల్లించాలని అప్పుడే మరో వ్యక్తికి రుణాలను అందించడానికి వీలవుతుందని ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ గురుప్రీత్ సింగ్ అన్నారు. శనివారం రాత్రి బ్యాంకులో పలువురు వీఓఏలను సన్మానం చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అనూష, ఏపీఎం నాగేశ్వర్‌రావు, నర్మెట ఏపీఎం రవి, సీసీ సత్యనారాయణ, కుమార్, నర్సింహులు, విజయలక్ష్మి, తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

పేదరికాన్ని జయించిన అన్నాచెల్లెలు



ఉద్యోగాలు సాధించిన మహేష్‌కుమార్, మౌనిక

బచ్చన్నపేట : మండలంలోని కొన్నెలో బక్క పద్మ–కె.శే.సోమయ్య దంపతుల కుమారుడు, కూతురు ఇద్దరూ ఇటీవల విడుదలైన డీ ఎస్సీ (ఎస్‌జీటీ) ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించారు. కుమారుడు మహేష్‌కుమార్ జిల్లా స్థాయిలో 5వ ర్యాంకు, కూతురు మౌనిక 15వ ర్యాంక్‌లను సాధించారు. ఒకే ఇంట్లో ఇద్దరికి ప్రభుత్వ కొలువులు రావడంతో గ్రామస్తులు వారిని అభినందించారు.